ఏళ్ళు పాపాయి పుట్టిన రోజు వాళ్ళకు పండుగ. తమ పండుగను తలాకొంచెం పంచి పెట్టి పంచుకోడం విశాలా రామారావుల మంచితనానికి నిదర్శనం.

పాపాయి పుట్టిన రోజు పండుగను పురస్కరించుకొని వెన్నెల్లో విందు ఏర్పాటు చేశాడు రామారావు.

వెన్నెల భగవంతు డిచ్చేది.

విందు మానవుడు తయారు చేసేది.

మానవుడి ప్రయత్నానికి భగవంతుడి అనుగ్రహం కూడా తోడైతే బ్రతుకు బ్రతుకంతా వెన్నెల్లో విందులాగా పరిణమించగలదని దానికి ప్రత్యక్ష తార్కాణం విశాలా రామారావుల దాంపత్యజీవితం.

ఆ రోజు రాత్రి వెన్నెల జరీ అంచువచ్చిన పసిమి నిగ్గుల పట్టు చీర కట్టుకుని వాహ్యాళికి బయల్దేరిన దొరసానిలా వచ్చింది. విశాల అంతరంగంలా చల్లటిదీ రామారావు ఆతిథ్యంలా తియటిదీ అయిన వెన్నెల తోటలో అడుగు పెట్టిన ప్రతి అతిథిని మున్ముందుగా పలకరించింది. నవ్వుతూ ఎదురుగా వచ్చి అతిథులను పేరు పేరునా పలకరించి స్వాగత సత్కారాలు నెరపింది విశాల. విందు ఏర్పాటు చేస్తూ ఎక్కడా తానై విహరిస్తున్నాడు రామారావు.

సాధారణంగా మంచితనమనేది అదృష్టదేవత చిన్నచూపుకు లోనుగావడం లోకంలో పరిపాటి. అపరిపాటికి మినహాయింపుగా కనిపించే అదృష్టవంతులు విశాలా రామారావు దంపతులు. విశాల హైస్కూల్లో పంతులమ్మ. రామారావు రివెన్యూ డిపార్టుమెంటులో ఉన్నతోద్యోగి. రకరకాల గందరగోళాలకు ఆటపట్టైన మహానగరంలో తరంగసంక్షుభితమైన కడలి నడుమ నిలిచిన ప్రశాంతమైన దీవిలాంటిది వాళ్ళ మేడ. ఆ మేడలో అదొక ప్రత్యేక దాంపత్యసామ్రాజ్యం వాళ్ళది. అక్కడ అనునయాలే గాని ఆత్మాధిక్యతా ప్రదర్శనాలు లేవు. మన్ననలే గానీ మండి పడడాలు లేవు. అనురాగాలేగానీ అలిగి కూర్చోడాలు లేవు. 'పాలూ నీరూ' అనీ 'పూవూ తావీ' అని ఆదాంపత్యంలో భార్యాభర్తల స్థానాన్ని వింగడించి చెప్పడం హాస్యాస్పదంగా వుంటుంది. ఎవరు పాలు, ఎవరు నీరు? 'ఎవరు పూవు, ఎవరు తావి? పాలలో కలసిన తర్వాత నీరు కంటికి కనిపించదు. పూవు లేకపోతే తావికి అస్కారమేలేదు. భార్యాభర్తల్లో ఒకరిని కించపరచి, మరొకరిని మీదికెత్తే యిలాంటి ఉపమానాలు విశాలారామారావుల దాంపత్యంతో పోల్చుకోడానికి ససేమిరా పనికిరావు. కానీ ఏమాటకామాటే చెప్పుకోవాలి. ఆలూ మగలన్న తర్వాత వాళ్ళల్లో ఒకరి వ్యక్తిత్వం బలీయం కావడంవల్ల రెండో వ్యక్తిత్వం మొదటి వ్యక్తిని అనుసరించుకుంటూ బ్రతుకు బాట, వెంట పయనించడం లోకంలో ఎక్కడ బడితే అక్కడ మనకు గోచరించే పరమసత్యం! అలాగైతే విశాలారామారావు దంపతుల్లో బలీయమైన వ్యక్తిత్వం ఎవరిది?

ఒక పట్టాన సమాధానం స్ఫురించని చిక్కు ప్రశ్న అదే! సాల్వుకాని క్రాస్‌వర్డ్ పజిల్‌లా నన్ను ఆశ్చర్యం పరిచే చిదంబర రహస్యం గూడా అదే!

“అదేమిటండీ మేష్టారూ! ఇక్కడేం చేస్తూ ఉన్నారు మీరు?”—హఠాత్తుగా వూడి పడ్డాడు రామారావు. “ఎంతకూ మీరు కనిపించక పోయే సరికి ఒకవేళ ఫంక్షను సంగతి మరచి పోయారేమో ననుకున్నాను . . . .”

“అలాగైతే నా జ్ఞాపకశక్తిపట్ల మీకు బొత్తిగా నమ్మకం లేదన్నమాట!” దెబ్బతిన్నట్టుగా నొచ్చుకున్నాను నేను.

“అబ్బే, అదేం కాదండీ మేష్టారూ! అరవయ్యేళ్ళు వచ్చాయి గదా మీకు! అరులో మరులో అంటారు మరి! . . . .”

నాకు అరవయ్యేళ్ళు వచ్చిన మాట నిజమే! కానీ అలాగని ఓ యువకుడి చేతిలో పల్టీ కొట్టడానికి మాత్రం మనస్కరించింది కాదు.

“నాజీవితంలో ప్రొద్దు పడమటికి వాలిపోయిం దన్న వాస్తవాన్ని నేనెందుకు కాదంటాను రామం!



రాంతకం రాజారాం

కానీ వయస్సు పైబడిన కొద్దీ మానవుడికి మళ్ళీ పసితనం వస్తుందంటారు. పసివాళ్ళకు డిటోగా ముసలివాళ్ళలోను జిహ్వాచాపల్యం కాస్త ఎక్కువన్న సంగతి నీకు తెలియంది కాదు మీరు మీ అమ్మాయికి పుట్టిన రోజు పండుగ చేసుకుంటున్నారనుకో! కానీ మమ్మల్ని ఆహ్వానించడం విందు భోజనానికే గదా!"

గొల్లున నవ్వేశాడు రామారావు. "భలేవారండీ మీరు! ఇలాగే మరింకొంత సేపు వాదాన్ని కొన సాగిస్తే యిక్కడికి వచ్చిన అతిథులందరూ మా విందు భోజనాల మూలంగానే బ్రతుకుతున్నారని చెప్పినా చెప్పేయగలరు మీరు! రండి, రండి, మనకోసం వాళ్ళందరూ వేచి చూస్తుంటారు." గుత్తులు గుత్తులుగా విరగబూచిన మాని మల్లెపువ్వుల మధుర సౌరభాల్లోనుంచీ నడిపించుకుని వెళ్ళినన్ను అతిథుల ఎదుట నిలబెట్టేశాడు రామారావు.

అక్కడ ఆడా మగా అందరూ కలసి నలభై యాభై మందికి తక్కువగా లేరు. అంతస్తుల తారతమ్యాలు, వయోవిభేదాలు విస్మరించి అందరూ ఒక కుటుంబానికి చెందిన వ్యక్తుల్లాగా, సమవయస్కుల్లాగా కలిసి మెలిసి యిష్టాగోష్ఠిగా కాలక్షేపం చేస్తున్న ఆ అతిథులు, వాళ్ళచుట్టూ నిశ్చలంగా నిల్చునివున్న పూలమొక్కల్లో పువ్వులతో బాటుగా పూచివున్న రంగురంగుల విద్యుద్దీపాల వింత సొబగులు, వాళ్ళ గుండెల్లో పండుగను పలికిస్తూ మింటికీ మంటికీ సరిగపోగులు జారవిడిచినట్టున్న పండు వెన్నెల—కన్నులకు విందుగా వున్న అదృశ్యాన్ని చూస్తూ నాలుగైదుక్షణాలపాటు అవశుడినై నిల్చుండి పోయాను.

"నమస్కార మండీ మేష్టారూ!"

కలకంఠి కూజితంలాంటి ఆమాటలు నాలో మొద్దుబారిపోయిన బాహ్యస్మృతికి గిలిగింతలు పెట్టాయి. అప్పటికిగానీ ఈపండువ కంతటికీ కారణభూతురాలైన పసిపాపను గురించి నేనించుమించుగా మరచిపోయానన్న సంగతి నాకు జ్ఞప్తికి రాలేదు. ఏదీ, ఎక్కడుందా అమ్మాయి? చుట్టూరా కలయ పరికించాను. దేవగన్నేరు చెట్టు చాటున ఎత్తయిన పీట మీద ఆణిముత్యంలా పొందికగా కూర్చుని ముద్దుగా చేతులు జోడించి నావైపు చూస్తోంది పద్మప్రియ.

పద్మ ప్రియ—అదే ఆ పాపాయి పేరు!

విశాల వేంకటేశ్వరస్వామి భక్తురాలు. అయిదేళ్ళు అనపత్యురాలుగా వుండిపోయిన తర్వాత లేకలేక వరప్రసాదంలా కలిగిన తనపాపకు ఆమె పద్మావతి అనినామకరణం చేయడంలో విపరీత మేమీలేదు. అలాగే భక్తికంటే రక్తికే ప్రాధాన్యమిచ్చే రామారావుకు ఆపేరు అంతగా నచ్చకపోవడం గూడా సహజమే! కొంత మార్పుతో అతడు 'పద్మప్రియదర్శిని' అన్నాడు.

"ఒద్దొద్దు. పద్మావతి అనడమే బాగుంటుంది" అంది విశాల.

"ఏం — 'పద్మప్రియదర్శిని' మాత్రం బాగుండదా ఏమిటి?" అంటూ మరాం చేశాడు రామారావు.

అక్కడొకరి మధ్యవర్తిత్వం కావలసి వచ్చింది. ఆపనికి నేను సాహసించాను. తల్లి పెట్టిన పేరుకూ

సబల

తండ్రి సూచించిన నామధేయానికి మధ్య నేను సాధించిన సామరస్యమే—పద్మప్రియ!

"రావలిసిన ఆఖరు అతిథి గూడా వచ్చేశారు. ఇక విందు ప్రారంభం కావడానికి చెప్పుకో దగిన అభ్యంతరమేమీ లేనట్టే!" బాకా వూదినట్టుగా విజ్ఞాపనం చేసుకున్నాడు రామారావు.

వడ్డనకోసం సిద్ధంగావున్న వంటమనిషి నిమిషాల్లో ఆకులు వేశాడు. చూస్తుండగానే ఫలహారాలు ఆకుల్లోకి వచ్చేశాయి.

"అంతా బాగానేవుంది కానీండి రామారావు గారూ . . . ." అందరూ ఉలికిపడ్డారు. సన్నెన్ను

పేరయ్యగారు రామయ్యగారి కూతురు పెళ్లి కుదర్చలేక బాధ పడుతున్నాడని విని ఆయనింటికి వెళ్లాడు. రామయ్యగారు కట్నం ఇచ్చుకోలేడు. "రామయ్యగారూ, మీ కూతురికి కట్నం పుచ్చుకోనివాడూ, ఆస్తి బాగా ఉన్నవాడూ, అందగాడూ, చదువుకున్నవాడూ, గుణవంతుడూ, మంచి ఉద్యోగం చేస్తున్నవాడూ అయిన వరుడు కావాలి. అంతేనా?" అన్నాడు.

"అంతే బాబూ మీ దృష్టిలో ఎవరైనా ఉన్నారా?" అని అడిగాడు రామయ్యగారు.

"అబ్బేలేదు. మీ ఉద్దేశం తెలుసుకుని మరీ వెతుకుదామని."

బి. సి. రావు (కర్నూలు)

పొడిగించడాని కన్నట్టుగా వాక్యాన్ని మధ్యలో త్రుంచేసింది. డాక్టరు ధర్మవేణి.

"బాగాలేని దేమిటండీ?" నలుగు రైదుగురు అతిథులు ఒక్కుమ్మడిగా ప్రశ్నించారు.

"ఏమాశ్చర్యం! బాగా లేనిదేమిటో నేనుచెబుతే గానీ వూహించుకోలేరా మీరు? ఇంటి యిల్లాలేదీ?"

అందరి కళ్ళూ విశాల కోసం వెదికాయి.

"గేటు దగ్గర కనిపించడమే కనిపించడం! ఆతరువాత నామట్టుకు నాకు కనిపించనేలేదు విశాల. ఏమైనట్టు?" మళ్ళీ ప్రశ్నిస్తూ రామారావు వైపు చూచింది ధర్మవేణి.

రామారావు మేడవైపు చూచాడు. మళ్ళీ అతిథుల వైపు చూచాడు. కాసేపు నీళ్ళునమిలి "బహుశా ఏదైనా కావలిసి వచ్చి యింటిలోపలికి వెళ్ళివుంటుంది. ఇప్పుడే వచ్చేస్తుంది" అన్నాడు.

"అదేమిటో గానీ ధర్మవేణిగారూ! ఈ రోజు విశాల వాలక మంతా అదో రకంగా వుంది. నవ్వుతూ ఎదురొచ్చిం దనుకోండి. కానీ నిజం చెప్పొద్దూ! అది ఆవిడ మామూలు నవ్వుకాదు . . . ." అంటూ హెడ్ మిస్ట్రస్ శాంతా దేవి సరిక్రొత్త వ్యాఖ్యానంతో ప్రసంగ రంగంలోకి ప్రవేశించింది.

"అబ్బే, ఉత్తపుణ్యానికి అవేం లేనిపోని సందేహాలమ్మా మీరు?" వారించినట్టుగా అడ్డు తగిలింది. పెద్ద ముత్తయిదువ. "ఇంట్లో సంబరమాయె! అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూచుకోవాలాయె! సాయంత్రానికల్లా అమ్మాయికి కాస్త నుస్తీ చేసి వుంటుంది. ఐనా అదేం చేస్తుంది?"

పెద్ద ముత్తయిదువ పుణ్యమా అని కాస్త వూపిరి తిప్పుకోగలిగాడు రామారావు. "అవునండీ అవును. ఈరెండుమూడు రోజులుగా విశాలకొక క్షణం తీరిక లేదంటే నమ్మండి! అసలే అబ్బినాకారపు మనిషి . . . ."

"ఇంకా నయం! చంటిపిల్ల అన్నారుకారు..." మయూరి క్రీంకరించినట్టుగా కిలారున నవ్వ సాగింది శాంతాదేవి.

అప్పటికి విశాలను గురించి తనకన్నా ఎక్కువగా తెలిసినట్టు తనను వేళాకోళం పట్టిస్తున్న శాంతాదేవి కేసి చురచుర చూడబోయాడు రామారావు. కానీ సభ్యతగా ఉండ దనుకున్నాడేమో, ఎంతో ప్రయత్నం మీద తనను తాను సంయమించుకో జూస్తూ ముఖాన్ని మరో వైపుకు త్రిప్పుకున్నాడు. మరికొంతసేపు విశాల కనిపించకపోతే రామారావేం చేసేవాడో వూహించడం కష్టం! ఆయిబ్బందిలో నుంచీ హఠాత్తుగా అతనికి విముక్తి ప్రసాదిస్తూ అల్లంత దూరంలో ఆపద్బాంధవిలా ప్రత్యక్షమైంది విశాల.

"రక్షించావమ్మా విశాల! నువ్వు లేని విందు మందులా వుంది మాపాలిటికి!" అంటూ యిది వరకు చెలరేగిన ఊహాపోహాలన్నింటిని రద్దుచేసి ఆ అతిథుల ధ్యాసనంతా ఆకులపైకి మళ్లించింది డాక్టర్ ధర్మవేణి.

విందు జరుగుతుండగా నేనొకటి రెండు సార్లు విశాలవైపు పరకాయించి చూచాను. చూచినకొద్దీ హెడ్‌మిస్ట్రెస్ శాంతాదేవి అనుమానంలో ఎంతో కొంత నిజం లేకపోలేదనిపించింది. అందరినీ పరామర్శిస్తూ ఎవరెవరికి ఏంకావాలో అడిగితెలుసుకుంటూ విశాల ఉత్సాహంతో అటూ ఇటూ తిరుగుతున్న మాట నిజమే! కానీ ఆ ఉత్సాహం ఆమె ముఖంలోనుంచి ఉండి ఉండీ అదృశ్యమైపోయి దాని స్థానంలో పరధ్యానం తాలూకు నీడలుదట్టంగా క్రమ్ముకుంటున్నాయి. అలా పరధ్యానం ఆవరించుకున్నప్పుడల్లా ఒకపని చేయబోయి మరొక పని చేస్తోంది విశాల.

అపరాధిని పట్టుకున్న రక్షకభటుడిలా ఒకసారి డాక్టరు ధర్మవేణి తన స్నేహితురాలి పరధ్యానాన్ని పసిగట్టేసింది గూడా!

"అదేమిటి విశాలా! ఒంట్లో బాగా లేదా ఏమిటి? చెప్పమ్మా తల్లీ! ఇక్కడ నువ్వు నీ మామూలు నవ్వులు నవ్వడం లేదని పుకారుగా

గూడా వుంది . . . .” అంటూ ఆమె జనాంతికంగా విశాలను నిలదీసి అడిగింది.

“నాకేం ధర్మవేణీ! బాగానే వున్నానే! లేదండీ కాస్త తలనొప్పిగా వుంది. అందుకనేయిందాకాయింటిలోపలికి వెళ్ళి యింత అమృతాంజనం పట్టించుకునివచ్చాను” అంది విశాల.

విందు పూర్తి అయ్యేసరికి గంట పదికావచ్చింది. అతిథు లొక్కరొక్కరే సెలవు తీసుకుని యిళ్ళకు వెళ్ళిపోయారు. “ఈవేళప్పు డిక మీరింటి కెక్కడ వెళ్తారుగానీ, యిక్కడే పడుకోండి మేష్టారూ!” అన్నాడు రామారావు. భర్త ప్రతిపాదనను భార్య బలపరిచింది. హాయిగా వుంటుందని రామారావు మంచాన్ని వరండాలో వేయించాడు. వేయించి తానూ వాలుకుర్చీలో మేనువాల్చాడు.

పై అధికారుల జబర్దస్తీ, క్రింది ఉద్యోగుల అలసత్వం, ఎలాగైనా కట్టుబాట్లను ఉల్లంఘించ డానికే ప్రయత్నించే ప్రజల మనస్తత్వం మున్నగు విషయాల్లో కొంతసేపు లోకాలోకనంగావించి ప్రసంగంలో భార్యప్రసక్తిరాగానే “ఐనా మా విశాల వుంది చూచారా మేష్టారూ!” అంటూ నిటారుగా కూర్చున్నాడు రామారావు. “నేనొక్కణ్ణి వుండ బట్టి సరిపోయిందిగానీ, లేకుంటే ఈవిడ ఏమైపోయి వుండేదా అన్నదే నా దిగులు! ఈ చీరైతే బాగుంటుంది—అని నేనే ఎన్నిక చేయాలి. తల్లో నవ్వులుంచుకోరాదూ—అని నేనే సలహా చెప్పాలి. కాఫీ తీసుకున్నట్టు లేదే—అని నేనే జ్ఞాపకంచేయాలి. అంతెందుకు, ఆవిడ కెప్పుడైనా జబ్బుచేస్తే ఆ విషయం నా అంతట నేనై తెలుసుకొనేదాక తాను నోరు విడిచి చెప్పదు. ఇప్పటి కిప్పుడు గుప్పుమని అమృతాంజనం వాసనవస్తే తాకిచూచాను. తలనొప్పి మాటకేం గానీ, ఒళ్ళు కాలిపోతోంది. . . .”

“అలాగా రామం! ఏదైనా ఔషధం యివ్వలేక పోయావా?” అన్నాను.

“ఔషధాలకేం కొదవ మేష్టారూ! మా యింట్లో ఓ అలమారా నిండుకూ ఔషధాలే వున్నాయి. డాక్టర్ చదువుకోవాలన్న కోరికుండేది నాకు! పెళ్ళయ్యాక ఆ చదువు చదవకపోయినా ఆ పరిజ్ఞానం మాత్రం దానంత టదే లభ్యమౌతోంది” లేచి నిల్చున్నాడు రామారావు. “నిద్రొస్తోంది. వెళ్ళి పడుకుంటాను మేష్టారూ! తెల్లవారుజామున చలివేస్తుందేమో, తలగడ క్రింద శాలువావుంటుంది తీసుకోండి” అంటూ అతడు లోపలికి వెళ్ళిపోయాడు.

రామారావు కుర్చీని ఖాళీచేశాడు గానీ అతడికి సంబంధించిన తలపులు నా మనసును ఖాళీ చేయడములేదు. భగవంతు డొక పుత్తడిబొమ్మను తయారు చేసి, ప్రాణాలు పోసి, “ఇదిగో రామారావ్! ఈ కానుకను స్వీకరించు” అంటూ విశాలను తనకు ప్రసాదించినట్టుగా భావిస్తాడు రామారావు. ఒక విధంగా చూస్తే అత డాలా భావించడం సమంజసమే ననిపిస్తుంది. నిజానికి రామారావుకు దేవుడిచ్చిన భార్య విశాల! విశాల మందస్మితాలన్నవందనారామవనంత శోభల్లో తన బ్రతుకు నొక తీయని పాటగా వెలయించుకున్న రామారావు ఒకప్పుడు మాయింట్లో వీధివైపు గదిలో వుండి కాలేజీలో చదువుకునేవాడు. ఏమంత కలిగిన కుటుంబంలో పుట్టినవాడు కాడు రామారావు. చిన్నప్పుడే తల్లిదండ్రులు గతించారు. శ్రీమంతు లయిన దూరపు బంధువుల ఔదార్య మొక్కటి మాత్రమే ఆసరాగా అతడు కాలేజీలో చేరాడు. చేరిన తర్వాత రెండు మూడేళ్ళు గడచిపోయాయి నాలుగో సంవత్సరం జరుగుతోంది. మార్చిలో అతడు చివరి పరీక్షలు వ్రాయబోతున్నాడనగా డిసెంబరులో ఓవిచిత్ర సంఘటన జరిగింది. ఆసంవత్సరం కుంభీపాతంగా వర్షాలు కురిశాయి. నదిలో వరదలొచ్చాయి. హేమంతం ప్రారంభమైనా నదీజలంలో ఎరుపుదనమింకా విరిగి పోలేదు. ఒకనాటి సాయంకాలం షికారుగా వంతెనపైకి వెళ్ళాడు రామారావు సూర్యు డస్తమించినా యింకా చీకటి పడలేదు. ఉన్నట్టుండి వంతెనపైన గగ్గోలు చెలరేగింది. పడిపోయింది, పడిపోయిందీ అంటూ పదిమంది కలిసి ఏక కంఠంతో పెట్టిన కేకలు ఏక్షణాన్నయితే తనకు వినిపించాయో ఆక్షణాన వెనుకా ముందు చూడకుండా ప్రవాహంలోకి దూకేశాడు రామారావు. ప్రమాదవశాత్తుగా కాలుజారి ప్రవాహంలో పడిపోయిన ఓ అమ్మాయిని ఒకానొక యువకుడు రక్షించాడన్న వార్త నగరమంతటా వ్యాపించింది. ఆ యువకు డెవరంటే ఎవరని

18 పేజీలో

స్వయంవరం

దేవిక

ప్రశ్నించుకొని, రామారావని తెలుసుకుని ఉపన్యాసకులు, ఆచార్యులు, యింకా పురప్రముఖులు స్వయంగా అతణ్ణి వెదుక్కుంటూ వచ్చి అభినందనలు అంద జేశారు. స్థానిక వారపత్రికలు అతడి ఫోటోను ప్రచురించి, ఆఫోటో క్రింద అతడి సాహసాన్ని వేనోళ్ళ ప్రస్తుతించాయి.

ఐతే ఆ సన్మానాలన్నీ ఒక ఎత్తు. ఏ అమ్మాయి ప్రాణాలనైతే రక్షించాడో, ఆ అమ్మాయి తనజీవితాన్ని అతనికే కైంకర్యంగా వినియోగించడానికి పూనుకోడం మాత్రమే ఒక ఎత్తు!

అవును. ఆ అమ్మాయే విశాల!

వేణుగోపాలస్వామి సన్నిధిలో నిరాడంబరంగా జరిగిపోయింది వివాహం.

చదువు పూర్తిగాకమునుపే పెళ్ళి. పెళ్ళి కాగానే కొత్తకాపురం. పరీక్షలో కృతార్థత, ఉద్యోగం. అందులో ప్రమోషన్ తరువాత కొన్నాళ్ళకు సంతానప్రాప్తి. దానిమ్మమొగ్గల్లాంటి బుగ్గలతో యింతింతలేసి చిలిపి కళ్ళతో అందాలు చిందే చిట్టిపాప . . ఒక్కమాటలో చెప్పాలంటే రామారావు సంసారనౌక శరత్కాల పూర్ణిమా నిశీథంలో నిండుగా ప్రవహిస్తున్న నదీజలాలపైన చల్లగా జారిపోతున్నపూలతెప్పలా సాగిపోతోంది. కానీ ఎంతటి శిక్షావహమైన పడవ ప్రయాణమైనా ఒక్కొక్క చోట సుడిగుండం,ఒక్కొక్కప్పుడు ఎదురుగాలిలాంటి చిన్నచిన్న ఉపద్రవాలుండకపోవు. సరిగ్గా అలాగే రామారావు సంసారరంలో సైతం అప్పుడప్పుడూ ఏవో కొన్ని అవాంతరాలు చెలరేగడం కద్దు! చెప్పకుండా పెట్టకుండా నేరుగానట్టింటిలోకి వచ్చికూర్చున్నబంధుసత్తముడిలా ఒకప్పుడు విశాలకు తలనొప్పి వచ్చేస్తుంది. తెల్లవారుజామున నిశాసుందరి పమిట చెరగు విసురులా వచ్చిపోయిన ఒకానొక మంచుసోనతాకిడికి కందిపోయిన తమ్మిపూవులా మరొకప్పుడు ఆమెముఖం యించుక ముకుళించుకపోతుంది. వేరొకప్పుడు అనారోగ్యపు చిన్నెలేమి లేకపోయినా ఆమె అదొక మాదిరిగా దిగులుముఖం పెట్టి “ఎందుకోగానీ మనసేమీ బాగుండటం లేదండీ” అనేస్తుంది.

రామారావుకు సంబంధించిన తలపులన్నీ ఒక ముగింపుకు వచ్చేశాయి. ఇక నిద్రపోవడమే తరువాయి! నాకూ నిద్రకూ మధ్య వెన్నెల విరగబడి కాస్తోంది. వెన్నలంతా మేసి ఏరు నెమరు వేసే మాట నిజమౌనో కాదోగానీ, వయసు ఉడిగిన ముదిమి రోజుల్లో గతస్మృతులను నెమరు వేసుకోడ మొక్కటే మానవుడికి ముఖ్యమైన కాలక్షేపంగా పరిణమిస్తుంది.

తాలూకాఫీసులో టంగుమని గంట మ్రోగింది. ఒక్కటే గంట. కుంభకర్ణుడి మహోదరంలో పడిన చాకలెట్ ముక్కలా ఆ ఘంటారావం నీరవ నిశ్శబ్దంలో కలిసి మటుమాయమైపోయింది.

మళ్ళీ అయిదు నిముషాలు గడచి పోయాయి. నాకోసం నిద్రాదుర్గ సింహద్వారాలు విచ్చుకుంటూ విచ్చుకుంటూవున్నాయి. అంతలో బాహ్యజగత్తునుంచీ ఏదో అలికిడి వినరావడంతో అవి తటాలున మూసుకున్నాయి. వినిపించింది తలుపుతెరచిన సవ్వడి. కళ్ళు తెరచాను. “నిద్రపట్టలేదా రామం?” అన్న ప్రశ్న నాలుక చివరిదాకా వచ్చి అక్కడే ఆగిపోయింది. బయటకు వచ్చిన వ్యక్తి రామారావుగాదు. విశాల!

“ఏమిటమ్మా విశాలా! శిరోభారానికి శీతల పవనం దివ్యౌషధ మనుకున్నావా ఏమిటి? జబ్బుగా వున్నప్పుడు యిలా అర్ధరాత్రి సమయంలో బయటికి రావచ్చునటమ్మా! తప్పుకాదూ! వెళ్ళిపడుకో తల్లీ!” అన్నాను.

“ఏం చేయమంటారు మేష్టరు గారూ! నిద్రపోవాలనే ప్రయత్నించాను. కానీ ప్రయత్నం ఫలించింది గాదు. ఈ రాత్రి కిక నిద్రపట్టే సూచనలు గూడా లేవు . . . .” అంది విశాల.

“అదేమిటమ్మా! నీమాటల ధోరణిని బట్టి చూస్తే నా కేమిటో అనుమానంగా ఉంది. నిద్రపట్టక పోవడానికి అనారోగ్యంగాకుండా మరేదైనా కారణం వుందా ఏమిటి?” ప్రశ్నిస్తూ విశాలవైపు చూస్తున్నాను. వెన్నెల కేసి చూస్తున్న విశాల కళ్ళలో కన్నీళ్ళు గిర్రున తిరుగుతున్నాయి.

వాలుకుర్చీ కానుకుని నిల్చుంది విశాల. ఆక్షణాన ఆమె మూర్తీభవించిన శోకంలా వుంది.

“చెప్పమ్మా చెప్పు. ఒక రిద్దరితో చెప్పుకుంటే గానీ విచారం తగ్గదు. చింతలకూ వంతలకూ చోటులేని ఆనందలోకాలే నీ విహారభూములని నే నింత వరకూ అనుకునేవాణ్ణి. ఈ రోజిదేమిటో విపరీతంగా ఉంది . . .”

మీ అందానికి మంచిదారి

మీ జీవిత విజయాలకు అందం అవుసరం ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపి నల్లబడి, ముది రూపువస్తుంది గ్లోరియా అనే ద్రవముయొక్క అద్భుత సౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది మీ అందం దినాదినాభివృద్ధి అవడానికి నెలకు అదమం కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవాన్ని వాడండి ముఖంమీద మొటిమలను వాటి మచ్చలను, ముడతలను, నమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్ని యిస్తుంది ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు అన్నిషాపులలో దొరకును

జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)

దుర్గా షాపెప్

"అల్విటోన్‌నే శిఫారసు చేస్తున్నది ఎందుచేతనంటే...

అది సుఖనిద్రనూ అధిక శక్తినీ కలిగిస్తుంది. దినమంతా శ్రమించిన ఆయాసం పరిహరించి హాయినిస్తుంది"

- తేలికగల ఏకసమ కణాలు
- అడుగున గసి నిలవక శీఘ్రంగా కరుగుతుంది
- ఎప్పటికంటె అధిక ప్రమాణం కలదు
- ఎప్పటికంటె బాగుపరచబడ్డ శ్రేష్ఠత కలది.



అల్విటోన్

భారతదేశపు ప్రియకర ఆహార పానీయం

అత్యంత ఆరోగ్య పద్ధతిని అత్యాధునిక యంత్రపరికరాలతో తయారైనది.

తయారీకః
అల్విటోన్ ల్యాబొరేటరీస్, మదరాసు-16.

EP

స ర ల

"మీరేకాదండి మేష్టరుగారూ! మావారు గూడా అలాగే అనుకుంటారు ఈ విశాల జీవితంలో ఆంతరంగికమైన ఆవేదనలు కొన్ని అంతర్లీనంగా దాగి వున్నాయన్న విషయం ఎవ్వరికీ తెలియదు .. "

రామారావు ఖాళీ చేసి వెళ్ళిన కుర్చీలో కూర్చుంది విశాల. మానసికోద్వేగం కాస్త చల్లబడటం కోసమన్నట్టుగా ఆమె ఒకటిరెండు నిముషాలు మౌనంగా కూర్చుండి పోయిన తర్వాత, గద్గదికమైన కంఠంతో మెల్లగా ఉపక్రమించింది —"ఈరోజు నాకొక దుర్వార్త అందిందండీ మేష్టరుగారూ! మా నాన్న గారు చనిపోయారు . . . "

"చనిపోయారా! చనిపోతే కన్న కూతురివి నువ్వు చివరిచూపుకోసం వెళ్ళలేకపోయావటమ్మా !" విస్మయంతో ప్రశ్నించాను

"ఈ మందభాగ్యురాలికి అంతటి అదృష్టం గూడానా మేష్టరుగారూ ! నాన్నగారు చనిపోవడం రెండు వారాల క్రిందట! ఆ మాట నాకు చెప్పి పంపాలన్నధ్యాస గూడా అక్కడెవరికీ లేకపోయింది "

విచార సమయంలో వివరాలను ఏకరువుపెట్ట వలసిందని అడిగేపాటి తెగువ నాకు లేదు. నా తటపటాయింపును యిట్టే కనిపెట్టగలిగింది విశాల.

"తల్లి చనిపోతే తండ్రి దాయాది—అంటారు. నా పట్ల ఆమాట అక్షరాలా సార్థకమైంది. మా పిన్నమ్మను గయ్యాళిగంప అంటే వాస్తవాన్ని కించపరిచి చెప్పినట్టవుతుంది. ఆమె తలలోంచి ఎగిరిపోయే వాళ్ళు ఆమె పిల్లలు. ఐనా వాళ్ళే నాన్నగారికి ఆత్మీయులుగా కనిపించారు. ఆయన నన్ను శత్రువుగా భావించారు. కానీ ఆయనకు నిజం తెలిసి వస్తుందనే, అనుకున్నాను ఏనాటికైనా ఆయన నన్ను వెదుక్కుంటూ వచ్చి నాయింట కాలుమోపగలరనే అనుకున్నాను. ఆ ఆశ గూడా అడియాసే అయిపోయింది . . . ."

మళ్ళీ ఒకటి రెండు నిమిషాల నిశ్శబ్దం.

"పిన్నమ్మ పాలిటికి నేను పానకంలో పుడకలా కనిపించేదాన్ని. ఈ పీడ ఎప్పుడెప్పుడు విరగడవుతుందా అని ఆమె కాచుక కూర్చుంది ఆమె ఉద్దేశానికి అనుగుణ్యంగా ఈడు రాకమునుపే నాకు పెళ్ళయిపోయింది. మా చుట్టాల్లో వెంకటనరసయ్యగారని ఒకాయన వుండేవారు. ఆస్తిపాస్తుల్లోగానీ, దర్పాలో గానీ ఆయ నొక పిల్లజమీందారులాంటివాడు నన్ను తన యింటి కోడల్నిగా చేసుకోడానికి ఆయన ముందుకొచ్చాడు. . . . "

ఇక్కడ కాసేపాగి, నిశ్చలంగా నావైపు చూచింది విశాల— "ఆయనలా ముందుకు రావడానికి కారణమేమిటో చెప్పమంటారా మేష్టరుగారూ! ఈ భూప్రపంచకంలో తన కుమారుడికి పిల్ల నివ్వడానికి సాహసించే తల్లిదండ్రు లెవరూ వుండరేమోనన్న సందేహమే అందుకు కారణం! ఆ కుమారుడి కప్పటికే ముప్ఫయియేళ్ళు మొదటి భార్య చనిపోయింది. ఆ వయసుకే ఆతడిలో వృద్ధాప్యపు లక్షణాలు పొడ సూపుతున్నాయి. మనిషి కంకాళంకంటే మెరుగ్గా

లేదు కొని తెచ్చుకున్న జబ్బుల మూలంగా అతడు కృంగి కృశించిపోయాడు నా అదృష్టమనండి, దుర దృష్టమనండి—పెళ్ళయిన తర్వాత ఆరు మాసాలకే అతడు చనిపోయాడు . . ''

అదొక స్వగతంలా ఆత్మకథా కథనాన్ని కొన సాగిస్తోంది విశాల—

విశాల తండ్రిపేరు నరసింహంగారు అల్లుడి మరణవార్త చెవిలో పడగానే ఆయన బుర్ర చురుగ్గా పని చేసింది. వెంకట నరసయ్యగారి ఆస్తిలో ఎంతో కొంత విశాలకు సంక్రమించకపోదు. శారదా చట్టాన్ని భంగపరచడమైతే జరిగిందిగానీ, కోర్టు కెక్కించ డానికి తగిన వయస్సింకా విశాలకు రాలేదు. అందాకా ఆమె నేం చేయాలన్న ఆలోచనతో ఆయన కొంత కాలం కొట్టుమిట్టాడిపోయాడు. ఆ ఆలోచనకు పర్యవసానంగా అర్ధాంతరంగా ఆగిపోయివుండిన విశాల హైస్కూలు చదువు మళ్ళీ కొనసాగింది. జీవితపు వైకుంఠపాళీలో పాములను తప్పించుకుంటూ విశాల ఒక్కొక్కటిగా నిచ్చెనలను అందుకోడం గూడా అప్పుడే ప్రారంభమైంది. స్కూలు ఫైనల్లో పాత శాలకంతా ప్రథమస్థానంలో ఉత్తీర్ణురాలుగావడంతో కాలేజీలో చేరడానికి ఆమెకు స్కాలర్‌షిప్ లభించింది

''ఇంటిదగ్గర పడుండక ఆడదానికి చదువులెందు కండీ! అంతంత పెద్ద చదువులు చదివాక దాని కళ్ళింక నేలవైపు చూస్తాయా'' అంటూ అడ్డు తగిలింది పినతల్లి.

''నేలవైపు చూడకుండా వుండటమే మనకు కావలసింది. ఆ ఆస్తి సంగతి తేలేదాకా మనం దాని ఇష్టానికి వ్యతిరేకంగా నడవగూడదు. . . .'' అంటూ భార్యకు నచ్చజెప్పుకున్నారు నరసింహం గారు

వీలైనంతలో సంపాదించడ మొక్కటి తప్పితే నరసింహంగారికి మరొక పని చేతగాదు పొదుపుగా వాడుకుంటే ఆయన సంపాదన ఆ కుటుంబానికి చాలకపోయేటంత తక్కువ గూడా కాదు. కానీ ఆ యింటి ఇల్లాలి కోరికలు అగ్నిగుండంలోనుంచీ పైకిలేచే జ్వాలాజిహ్వల్లాంటివి ఆజ్యంపోసినకొద్దీ అవి విజృంభించేవేగానీ, ఉపశమించేవిగావు తానూ, తన బిడ్డలు,తన చుట్టాలు మినహాగా మిగిలిన ప్రపంచం ఏమైపోయినా పట్టించుకోని స్వభావం ఆమెది. ఆమె నరసింహంగారిని తన కోరికలుతీర్చే సాధనంగా మాత్రమే చూచింది ఆమె పెంపకంలో బిడ్డలకు గూడా అలాంటి భావమే ఏర్పడింది వేళకు వంట గాదు పిల్లలు బడికి వెళ్ళరు బద్ధకించినప్పుడల్లా హోటల్లోనుంచీ, కారియర్‌తో భోజనం తెప్పించు కుంటారు పిల్లలకు చదువు చెప్పడాని కొక టీచరు యింటికే వస్తాడు హోటల్ భోజనం ఆరోగ్యానికి సరిపడదు భయభక్తులు లేకపోవడంవల్ల ప్రయివేట్ మాస్టారిదగ్గర పిల్లలకు చదువురాదు కలుపు బలిసిపోతున్న పంట పొలంలా అపమార్గాలు విచ్చలవిడిగా చెంరేగుతున్న ఆ సంసారంలో ఏమీ చేయలేని నిస్సహాయకరమైన పరిస్థితుల మధ్య విలవిలలాడిపోసాగారు నరసింహంగారు ఎవరికోసమైతే తాను అహరహమూ శ్రమిస్తున్నాడో, వాళ్ళ దృష్టిలో పూచిక పుల్లకన్నా హీనంగాపరిగణింపబడుతున్న మానవు డెవడైతే వున్నాడో వాడు భగవత్సృష్టిలోని నికృష్ట ప్రాణుల్లో ప్రథమంగా లెక్కింపదగినవాడు. ఆ చీకటి బ్రతుకులో నరసింహంగారి కొక్క ఆశాకిరణం మాత్రమే మిగిలింది. విశాలమూలంగా వో అయిదంకెల పెద్ద మొత్తం తన చేతిలో వూడి పడుతుందనీ, అంతటితో తన కుటుంబంలో నవజీవనం ప్రారంభమవుతుందనీ ఆయన భావింపసాగారు!

కానీ ఆ మొత్తం ఎంతవరకూ సద్వినియోగం కాగలదని యోచించే వోపిక మాత్రం ఆయనకు బొత్తిగా లేకపోయింది.

సదరు నరసింహంగారికి నగరంలో రామేశంగారని ఓ అడ్వొకేటు మిత్రుడు దొరికాడు. చేబట్టిన ప్రతి కేసునూ, తన కొక శాశ్వతభృతిగా మలచుకోడంలో సిద్ధహస్తుడైన రామేశంగారు వెంకట

మా పాప

యం. యల్. నారాయణస్వామి

మా పాప రూపం
అనురాగదీపం,
మా పాప మాటలు
ముత్యాల మూటలు!
మా పాప పాటలు
పండిన పంటలు,
మా పాప ఆటలు
మల్లియల తోటలు,
మా పాప రాగము
రతనాల హారము,
మా పాప వేడుకలు
చూడ ముచ్చటలు.

నరసయ్యగారి ఆస్తిలో విశాల కొక పెద్ద వాటా లభించేదాకా తనకు నిద్రపట్టదని తలగడగా విని యోగించుకోదగిన తనా న్యాయ శాస్త్ర గ్రంథం మీదుగా శపథం చేశారు దుర్భర పరిస్థితుల్లో తల మునుకలైవున్న క్లైయింట్ల దగ్గర ఫీజు పుచ్చుకోడం తన పాలిసీకి విరుద్ధం గనుక ఈ కేసును తాను ఉచితంగానే నిర్వహింపగలనని అభయం గూడాయిచ్చారు.

అంతటితో వూరుకున్నారుగారు రామేశంగారు!

నగరంలో జరిగే సభల్లోనూ, సమావేశాల్లోనూ తరచుగా గంభీరోపన్యాసాలివ్వడం రామేశం గారి వివిధ వ్యాసంగాల్లో ఒక్కటి ఆ ప్రసంగాల్ని విన డానికి అలవాటు పడిన శ్రోతలు ఆయన ఉపన్యాస ధోరణిలో ఓ అపూర్వమైన విశేషాన్ని గమనించి ఆశ్చర్యచకితులైపోయారు అగ్గిపెట్టెల కంపెనీ వార్షికోత్సవంలో మాట్లాడమన్నాసరే, ఆడవాళ్ళను గురించి విధిగా ఓ అరగంటసేపు దూషించడం రామేశంగారి అలవాటు లోకంలోని అన్ని అనర్థాలకూ స్త్రీవిద్యే మూల కారణమనీ, ఆ అనర్థాల నుంచీ బయట పడడానికి ఘోషా పద్ధతి ఒక్కటే తరణోపాయమనీ ఎలుగెత్తి చెబుతూ వచ్చిన రామేశం గారు ఉన్నట్టుండి ఓ శుభ ముహూర్తాన వితంతు వివాహం ధర్మసమ్మతమేనని ఓ సరికొత్త గ్రామఫోను రికార్డుకు ప్రారంభోత్సవం చేసేశారు. ఆనాటినుంచీ వితంతు వివాహావశ్యకత ఆయన ఉపన్యాసాల్లో ఒక ముఖ్యాంశమైపోయింది

రామేశంగారి ఈ విచిత్ర ప్రవర్తనకు వెనుక నిక్షిప్తమైవున్న దూరాలోచన చాలామందికి తెలిసింది గాదు. ఆయనగారికి బి యల్. పట్టం పుచ్చుకుని కొత్తగా బోర్డు కట్టిన కుమారుడున్నాడు. ఆ జూనియర్ లాయరుకు విశాలను ముడిపెడితే వృత్తి ప్రారంభించిన క్రొత్తలో అంతగా ప్రాక్టీసు రాకపోయినా అతడు సర్దుకోగలడని రామేశంగారు తలపోశారు!

ఆనాటికింకా కాలేజీలో చదువుకుంటూవుంది విశాల తన చుట్టూరా క్రమ్ముకుంటున్న విష వాతావరణాన్ని ఆమె సులభంగానే పసిగట్ట గలిగింది. అందులోనుంచీ బయట పడకపోతే తన జీవితానికి కాంతిగానీ, తన మనసుకు శాంతిగానీ వుండబోవని గూడా ఆమె గ్రహించింది ఆదినుంచీ ఆమెను ఆదుకుంటూ వచ్చిన అదృష్టరేఖ యిక్కడ గూడా తన ప్రభావాన్ని చూపించింది. ఓ రోజు సాయంకాలం హాస్టలుకు తిరిగి వచ్చేసరికి గది ఎదుట బెంచీపై కూర్చుని విశాలకోసం వేచి వున్నారు వెంకట నరసయ్యగారు ముసలివయస్సులో తనను కోర్టుకీడవడం న్యాయం కాదనీ, ఏదో ఒక రాజీ సద్ధతికి ఒడబడవలసిందనీ ఆయన విశాలను దీనంగా అర్థించారు. వ్యాపారధోరణి ప్రదర్శించిన ఆ వయోవృద్ధుడి మనసుకు నొప్పి కలిగించలేకపోయింది విశాల. చెక్కుమీద తనకు తోచిన సంఖ్యవేసి, మడిచి విశాల చేతిలోపెట్టి వెంకట నరసయ్యగారు తిరిగి చూడకుండా వెళ్ళిపోయారు

విశాల కోర్టులో జరుగుతున్న కేసును ఉపసంహరించుకున్నదన్నవార్త నరసింహంగారికి కాస్త ఆలస్యంగా చేరింది. ఆరోజు టపాలోనే ఆయనకు విశాల దగ్గరనుంచీ ఎంతో కొంత పైకం గూడా ముట్టింది. ఐతే ఆ ముట్టిన పైకానికీ, విశాల మూలంగా లానాశించిన మొత్తానికీ ఎందునా పొంతన లేకపోవడంతో నరసింహంగారు అగ్గి మీద గుగ్గిలమైపోయారు విశాల పినతల్లి నిర్విరామంగా శాపాలు, మిరియాలు నూర సాగింది దూషణ భాషణాలు వర్షించి, వికట తాండవాలు సలిపిన తర్వాత ఆ భార్యా భర్త లిద్దరూ కలిసికట్టుగా తమ కిక విశాలతో సంబంధ బాంధవ్యాలు లేవని, తమకు తామే తెగతెంపులు చేసుకున్నారు

నగరంలో రామేశంగారు సైతం అలాంటి ఎదురుదెబ్బే ఒకటి తినక తప్పిందిగాదు వట్టి మాటల కృతజ్ఞతతో సరిపెట్టకుండా కేసును నడిపించినందుకు ఆయనకు యథోచితమైన ప్రతిఫలం చెల్లించేసింది విశాల. తనపట్ల విశేషమైన ఆదరాన్ని ప్రకటిస్తూ, మాటి మాటికీ హాస్టలుకు విచ్చేసి తన యోగక్షేమాలు కనుక్కుంటున్న ఆ తండ్రి కొడుకుల సౌజన్యానికి కృతజ్ఞతను వెలిబుచ్చి

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)
గోపాలపురం తూ. గో. జిల్లా
కుష్టు బొల్లి మేహవాడ
వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ-
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము.

డాక్టర్ అగుటకు:
ఇంటియందు పోస్టుద్వారా హోమియోపతి చదువుకొని, ఎం.డి. హెచ్.డిప్లమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వెంటనే వ్రాయుండి:
TAGORE HOMOEOPATHIC COLLEGE & HOSPITAL, (APWM), Bahadurgarh, Near Delhi.

విషపు కోతగాయములు

జామ్-బక్ తో త్వరితంగా మానును

కోతలు, పగుళ్లు, కీటక కాటులను. త్వరితంగా నివారించును . . . కాళ్ల వాపులు, వ్రణములు, కాలిన పుండ్లు, విషగాయములను త్వరగా మాన్పును . . . తం గట్టిని నిర్మూలించును. ఏబాధ కైనను జామ్-బక్ వాడ వచ్చును. ఇది చర్మవ్యాధులకు నానావిధ మూలికా ఔషధము. దీనిలో జంతు క్రొవ్వులు, నూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.

Zam-Buk
జామ్-బక
మూలికా బామ్



ఇది మందుల వ్యాపారు లందరివద్దను దొరకును.
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి.

సోల్ ఏజంట్లు . ద ద & కంపెనీ,
86, సైవప్పనాయక వీధి, మద్రాసు-8.

సబల

వాళ్ళావిధంగా తనకోసం తమకు శ్రమ కలిగించుకోడం భావ్యంకాదని కూడా విశాల విన్నవించుకుంది

అంతటితో చిక్కులన్నీ పరిష్కారమైనట్టే కనిపించాయి. కానీ, మానవ జీవితంలో చిక్కులనబడేవి ఒక స్థలానికీ, ఒక కాలానికీ పరిమితమైనవిగావు. అవి ఎప్పుడంటే అప్పుడు, ఎక్కడబడితే అక్కడ ప్రత్యక్షమవుతుంటాయి. విశాల జీవితంలో సైతం కొత్త చిక్కులు కొన్ని ఉత్పన్నమయ్యాయి.

అందచందాలకుకొలబద్దలులేవు.ఎవరిఅందంవాళ్ళది. కానీఅందరినీ మైమరపింపుకు గురిచేసే అందచందాలు ఏ ఒక్క వ్యక్తినైనా ఆశ్రయిస్తే ఆ వ్యక్తి రకరకాల యిబ్బందులకు లోనుగావలసి వుంటుంది. అయాచితంగా 'అందాలరాణి' బిరుదానికి పాత్రురాలైన విశాల విషయంలో అలాంటి యిబ్బందులే ప్రారంభమయ్యాయి.

ప్రారంభం కావడం అందువల్లనే అయినా అవి పెచ్చుపెరిగి పోవడానికి వేరొక కారణం తోడైంది. అందాకా వట్టి పూవే విశాల! సంపన్నురాలు గావడంతో ఆ పూవుకు తావి గూడా సమకూరినట్టయింది.

భృంగకుమారుల్లాంటి విద్యార్థులు విశాలను కథా నాయికగా వరించి తమ ప్రేమాయణాలకు శ్రీకారాలు చుట్టేశారు.

ఒక విద్యార్థి రెప్ప లల్లార్చకుండా తదేకదృష్టితో విశాలవైపు చూస్తూ కూర్చునేవాడు మరొకతను స్వవిరచిత విరహ గీతికలు ఆలపించేవాడు వేరొక యువకుడు ఏదో ఒక వ్యాజంతో విశాలతో మాట్లాడడానికి ప్రయత్నించేవాడు. తద్విధంగా ఆ ప్రేమసమాజంలో పది పన్నెండు మంది సభ్యత్వం స్వీకరించారు. పార్టీల్లో, వర్గాల్లాగా ఆ సమాజంలో మళ్ళీ రెండు చీలికలు. పైకి బుద్ధిమంతుల్లా కనిపిస్తూ, రోజు కొక్క ప్రేమలేఖ వ్రాసిపడేసే మితవాదులు కొందరైతే, ప్రేమ లేఖలతోబాటు ఖయ్యూస్‌లా క్రాఫింగ్ చెరుపుకుని, దేవదాసులా దిగులు ముఖంపెట్టి, నిరాశతో, నిట్టూర్పులతో అలమటించిపోయే అతివాదులు కొందరు.

జీవితంలో ఎన్నడూ యిలాంటి విపత్కర పరిస్థితిని ఎదుర్కోలేదు విశాల. ఇందరు మగరాయుళ్ళలో ఎవరినో ఒకరిని తన జీవిత నౌకకు కర్ణధారిగా ఎన్నుకుంటేనేగాని వీళ్ళు తనను బ్రతకనిచ్చేటట్టులేదు. కానీ ఎలా ఎన్నుకోడం? శివధనస్సును విరిచినవాడే నాకు పతి—అంది సీత. మత్స్యయంత్రాన్ని త్రుంచినవాడే నాకు భర్త—అంది ద్రౌపది. ఆవిధంగా తనేం పరీక్ష పెట్టగలదు విశాల ?—

ఇంతవరకూ తన ఆత్మకథను చెబుతూ వచ్చిన విశాల, "మిగిలిన కథ మీకు తెలిసిందే" నంటూ ముక్తసరిగా ముగించింది.

నేను నిర్ఘాంతపోయాను.

"పొగమంచులో సూర్యబింబంలా వాస్తవం నాకేమంత స్పష్టంగా భాసించడంలేదమ్మా. విశాలా! అలాగైతే నువ్వు గూడా ఆ ప్రేమాకుల చిత్తులకందరికీ ఓ పరీక్ష పెట్టదలచుకున్నావన్నమాట! కొంపదీసి నువ్వు తలపెట్టిన పరీక్ష నదిలో పడిపోవడం కాదుగదా!"

విశాల నిరుత్తర. అవనతముఖి. ఆమె మౌనం చెప్పకనే చెబుతోంది—నా వూహ అక్షరాలా సత్యమని!

రాత్రి రెండు గంటలవేళ. పుచ్చపువ్వులాంటి వెన్నెల. వెన్నెల్లో విరిసి నవ్వుతున్న పువ్వులు. మంద పవనంతో కలిసి వస్తున్న సుమపరిమళాలు. ఎట్ట యెదుట తన జీవిత సహచరుణ్ణి ఎన్నుకోడంకోసం మరెవ్వరూ కలలోనైనా వూహించడానికి వీల్లేని సాహసానికి పూనుకున్న విశాల! ఆక్షణాన అనిర్వచనీయమైన అలౌకికానుభూతి ఒకటి నా మానసాకాశమంతటా తెరలు తెరలుగా వ్యాపిస్తోంది.

"వివాహం లాటరీలాంటిదంటారు గదండీ మేష్టరుగారూ! నా పట్ల ఆ సూక్తి నిజంకాలేదని తెలుపుకోడానికి నేను సంతోషిస్తాను. నా సాహసానికి తగిన మూల్యం లభించింది. నీడలా నన్ను వెన్నంటిన వాళ్ళు, పీడలా ఒక పట్టాన వదిలిపెట్టనివాళ్ళు, వంతెనపైన మట్టిబొమ్మల్లా నిలబడివుండగా ఎవరి పేరైతే నా కంతవరకూ తెలియదో, ఎవరి జీవితమైతే నాకు అపరిచితమో అట్టి వ్యక్తి ఒకరు నన్ను రక్షించడంకోసం నదిలో దూకడం జరిగింది. విచిత్రంగా లేదా మేష్టరుగారూ!"

విచిత్రం మాట దేవుడెరుగు! ఒకానొక అమంగళం స్ఫురించడంతో నా ఒళ్ళు గగుర్పొడిచింది.

"చూడమ్మా విశాలా! నువ్వింతదూరం నీ కథ చెప్పుకొచ్చాక నేను నిన్ను మందలించడానికి పూనుకుంటున్నానని మాత్రం అనుకోవద్దు. ఎట్టి పరిస్థితిలోనూ, ప్రాణాలతో చెలగాటం భావ్యంగాదు. ఎవరో ఒకరు నిన్ను కాపాడడంకోసం నదిలో దుముకుతారన్న నమ్మకం నీకుండవచ్చు కానీ కీడెంచి మేలెంచడం ఎప్పుడూ మంచిది. . . ."

"అంతరంగికమైన ఆవేదనల్లాగానే ప్రతి వ్యక్తికీ అంతరంగికమైన రహస్యాలు గూడా కొన్ని వుంటాయంటే మీ రొప్పుకుంటారా మేష్టరుగారూ!'

"రహస్యమా! ఏమిటమ్మా అది?" నా ఉత్కంఠకు ఎల్లలే లేవు.

"ఎవరితోనూ చెప్పబోవడంలేదని హామీ యివ్వగలరా మేష్టరుగారూ?"

అలాగేనని హామీ యిచ్చాను.

"చివరికి మా వారితోనైనాసరే!"

ఈ షరతుకు సైతం అసందిగ్ధంగా అంగీకారం ప్రకటించాను.

"నాకు ఈత బాగా వచ్చు" అంది విశాల ★